

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 27 ఆగస్టు 2025 పేజీలు : 10



## అందోల్ నియోజకవర్గ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులు

# వేగవంతం చేయాలి

అందోల్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల లో జరుగుతున్న నిర్మాణం పనులు, అభివృద్ధి పనుల పై అందోల్ పాలిటెక్నిక్ కళాశాలలో విస్తృతస్థాయిలో మంత్రి సమీక్ష జరిపారు. అందోల్ నియోజకవర్గంలోని విద్యా సంస్థల అభివృద్ధి, మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచించారు.

# ఆందోలులో మొదలైన సాండ్ బజార్



ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ

మార్కెట్ ధరతో పోలిస్తే ఒక మెట్రిక్ టన్ కి 1500 వరకు ఆదా

ప్రతి ఇందిరమ్మ లబ్ధిదారునికి రూ.50,000 లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు

ఇకపై సాండ్ మాఫియా చేతుల్లో ఇసుక ఉండదు

లబ్ధిదారులను కాపాడుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం

-సాండ్ బజార్ ప్రారంభోత్సవం సందర్భంగా వైద్యారోగ్య మంత్రి దామోదర్

## ఎస్సీ ఎస్టీ మహిళ రైతులకు

# 50 శాతం రాయితి

ఇతరులకు 40 శాతం రాయితీపై

వ్యవసాయ పరికరాలకు

నారాయణఖేడ్ డివిజన్ లో రైతులు ధరఖాస్తు చేసుకోగలరు

. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కే నూతన్ కుమార్.



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన 2025 సంవత్సరానికి రైతులకు అందించే వ్యవసాయ పరికరాలకు రైతులు ధరఖాస్తు చేసుకోవాలని కె. నూతన్ కుమార్ నారాయణఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు తెలిపారు. నారాయణఖేడ్ డివిజన్ లోని అన్ని గ్రామాల రైతులు వ్యవసాయ పరికరాలకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా ల రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వనున్నట్లు నారాయణఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. నూతన్ కుమార్ తెలిపారు. నారాయణఖేడ్ డివిజన్ కి కేటాయించిన వ్యవసాయ పరికరాలు 1. 1731 బ్యాటరీ స్ప్రేయెర్లు2. 230 పవర్ స్ప్రేయర్లు/పంపులు 3. 85 రోటవేటర్లు 4. 21 సీడ్ కమ్ ఫెర్టీలేజెర్ డ్రిల్లులు 5. 141 డిస్క్ హ్యారో/కల్టివేటర్/ఎంబి ప్లావ్/కేజీ వీల్ 6. 25 పవర్ వీడర్లు 7. 21 బ్రష్ కట్టర్ 8. 20 .పవర్ టిల్లర్ 9. 8 .మెయిజ్ షెల్లర్ 10. 10 స్ట్రా బైలర్ మొత్తం 2295 పనిముట్లు ఉన్నాయని తెలిపారు దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకున్న అనంతరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది, ఈ కమిటీ కన్వీనర్ గా మండల వ్యవసాయ అధికారి, సభ్యులుగా తహసీల్దార్, ఎంపిడిఓలు వ్యవహరించనున్నారు. ధరఖాస్తుకు కావాల్సిన ప్రతులు, ధరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ట్రాక్టర్ సంబంధించిన పరికరాలకు ఆర్ సి జిరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం, 2 పాస్ ఫోటోలు, నెల సారానికి సంబంచిందిన సాయిల్ హెల్త్ కార్డును తప్పనిసరిగా జతపరచి సంబంధిత రైతువేదిక లోని క్లస్టర్ ఏ.ఈ.ఓ.లేదా మండల వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతులు దరఖాస్తు చేసుకోవాలి

# దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రజలకు సాండ్ బజార్ నుండి ఇసుక ను సరఫరా

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇసుక ను అందించటమే లక్ష్యంగా సాండ్ బజార్ ల ఏర్పాటు .
సాండ్ బజార్ ప్రారంభోత్సవం ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా
వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి , ఆగస్టు 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**సంగారెడ్డి జిల్లా పరిధిలో,ఆందోల్ నియోజకవర్గం లో, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగుపేట జోగిపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన ఇసుకను సరసమైన ధరలో అందించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యం. దళారుల బెడద లేకుండా, పారదర్శక పద్ధతిలో, నేరుగా ప్రజలకు ఇసుక అందించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .ఇసుక తరలింపు వాహనాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో సాండ్ బజార్లు,ఆందోల్ నియోజకవర్గం సహా జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో ఒక సాండ్ బజార్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని వలన ప్రజలు తక్కువ దూరంలోనే అవసరమైన ఇసుకను సులభంగా పొందగలరని ఆయన పేర్కొన్నారు ఇళ్ల నిర్మాణం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలో సహజసిద్ధమైన ఇసుక రీచ్‌లు లేవు. ఈ కారణంగా ఇక్కడి ప్రజలు ఇప్పటివరకు అధిక ధరలకు, మధ్యవర్తుల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది.ఇకపై లబ్ధిదారులు, గృహనిర్మాణదారులు తక్కువ ధరలో, నాణ్యమైన ఇసుకను ఈ బజార్ల ద్వారా పొందవచ్చని మంత్రి తెలిపారు.ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు సాండ్ దళారుల బెడదను పూర్తిగా అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఇసుక సరఫరా ప్రక్రియలో ఎవరైనా దళారుల మాదిరిగా వ్యవహరించినా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, హౌసింగ్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో ఇసుక కొరత సమస్య రాకూడదు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి కావలసినంత ఇసుక సాండ్ బజార్లలో నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని మంత్రి అధికారులను ఆదేశించారు.సాండ్ బజార్ల ఏర్పాటు వలన స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న కాంట్రాక్టర్లు, మేస్త్రీలు కూడా నాణ్యమైన ఇసుకను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు. ఇసుక సరఫరా ఆన్‌లైన్‌లోనూ పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా , జిల్లా అదనపు ( స్థానిక సంస్థలు)కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘుబాబు,జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , పిఏసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి , హౌసింగ్ , రెవిన్యూ , పోలీస్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం



మెదక్ జిల్లా భాజపా నాయకులు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** తమపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు నిరంతరం శ్రమించి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మెదక్ జిల్లా భాజపా నూతన కమిటీ నాయకులు అన్నారు. భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సంఘసాని సురేష్, రంజిత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్, భాజిపేట రాజేందర్ నారాయణరెడ్డి, శంకర్ గౌడ్ లు, జిల్లా కార్యదర్శులు బిక్షపతి, సత్యనారాయణ గౌడ్, అశోక్ సాదుల్ల, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సంగీత, కార్యాలయ కార్యదర్శి సాయి నూతన కమిటీ సభ్యులను రఘునందన్ రావు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, బిజెపి నాయకులు రమేష్ యాదవ్, మండల అధ్యక్షుడు నగేష్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 63 లక్షల గంజాయి పట్టివేత ముగ్గురిపై కేసు నమోదు....

ఇద్దరి అరెస్ట్.. రెండు కార్లు స్వాధీనం.
ఏవోబి నుంచి మహారాష్ట్రకు తరలి వెళ్తున్న గంజాయి.
సంగారెడ్డి లో స్వాధీనం

**సంగారెడ్డి , ఆగస్టు 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి రెండు కార్లలో 122.85 కేజీల గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి డిటిఎఫ్ టీం సోమవారం పట్టుకున్నారు. ఏవోబి నుంచి గంజాయి మహారాష్ట్రకు వెళు తుందనే సమాచారంతో సంగారెడ్డి కంది మండలం చేర్యాల గేటు వద్ద కాపు కాసి మహారాష్ట్రకు చెందిన వాహనాలను నిలిపి తనిఖీలు నిర్వహించారు. కార్లలో పైన చూస్తే.. ఏ రకమైనటువంటి గంజాయి కనిపించదు. కానీ కారు డిక్కీలోనూ కారు బాడీ కింద ప్రత్యేకమైనటు వంటి అరలు చేయించి గంజాయిని సరఫరా చేస్తున్న విషయాన్ని డిటిఎఫ్ సిఐ దుబ్బాక శంకర్, నజీర్ పాషా సిబ్బంది కలిసి చేదించారు. ఒక కారులో 69.5 కేజీలు, మరో కారులో 53.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అబ్దుల్ వహాబ్ సయ్యద్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తి తో పాటు ఉమాకాంత్ సబర్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. చాంద్ మహమ్మద్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ మెదక్ డిప్యూటీ కమిషనర్ జే. హరి కిషన్ సంగారెడ్డిలోని ఎక్సైజ్ ఎక్సైజ్ సూపరిడెంట్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. డిటిఎఫ్ టీం సభ్యులతో పాటు సంగారెడ్డి ఎక్సైజ్ సూపరిడెంట్ నవీన్ చంద్ర ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ కొనసాగింది. పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నటువంటి సంగారెడ్డి డిటిఎఫ్ టీం ను ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అభినందించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, ఆగష్టు 26(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ పట్టణ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాంనగర్ జాకీర్ మామ మరణించడం జరిగింది. విషయం తెలుసు కున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఎల్లప్పుడు అండగా ఉంటాం అని మనో ధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యేతో పాటుగా జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరూ రాథోడ్, మాజీ సర్పంచ్ జగదీష్ తదితరులు ఉన్నారు.

# ఎవరైనా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడిన ఆడించిన జైలుకే

ఎస్సై మహేష్

సిర్గాపూర్ మండల ప్రజలకు ఎస్సై మహేష్ హెచ్చరిక

ఆన్లైన్ లో బెట్టింగ్ ఆడిన ఆడించిన పోలీస్ నిర్ధారణలో రుజువైతే కఠిన చర్యలు తప్పవు జాగ్రత్త...!

**సిర్గాపూర్ ఆగస్టు 26(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై మహేష్ పత్రిక ప్రకటనలో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ...మండల కేంద్రం, పరిధిలో ఎవరైనా ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్ లు ఆన్‌లైన్ క్రికెట్ గేమ్స్ ఆడటం, బెట్టింగ్ నిర్వహించిన, బెట్టింగ్ యాప్లను డౌన్లోడ్ చెయ్యరాదని అన్నారు. బెట్టింగ్ యాప్ల వల్ల యువత సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. బాధితులను ఆకర్షించడానికి బెట్టింగ్ యాప్ల నిర్వహించే వారు పెద్దఎత్తున ప్రకటనలు ఇస్తు మోసగిస్తున్నారు. బెట్టింగ్ యాప్ల బారినపడుతున్న బాధితులు అప్పులపాలై ఆత్మహత్మలు చేసుకుంటున్నారు. నేటి యువతకు టెక్నాలజీ అరచేతిలోకి వచ్చేసింది. చదువును పక్కన పెట్టిమరీ స్మార్ట్ ఫోన్లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ ఊరించే ప్రకటనలకు ఆకర్షితులవుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయన్న ఆశతో అప్పులు తెచ్చి మరీ పెట్టుబడులు పెడుతున్నారు. మొదట ఫ్రీ గేమ్స్ తో వల వేస్తున్న యాప్స్ నిర్వాహకులు...వాటికి అలవాటు పడ్డాక ప్రీమియం పేరిట రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నారు. వీటిల్లో గెలిస్తే రూ.లక్షలు, కోట్లు సంపాదించొచ్చని ఆశ పెడుతున్నారు. నమ్మిన కొందరు యువత వలలో చిక్కుకుపోయి ఆర్థికంగా చితికి పోతున్నారు. కన్నవారికి, కుటుంబ సభ్యులకు తెలియకుండా డబ్బులు దొంగిలించి మరీ పెట్టుబడులు పెడుతున్నారు.



మరికొందరు బయట అప్పులు చేసి మరీ ఆడుతున్నారు. బెట్టింగ్ యాప్ల వల్ల ఎంతగానో నష్టపోతున్నారు. క్రమంగా అప్పుల పాలై జీవితాన్ని చాలిస్తున్నారు. ఈజీగా మనీ సంపాదించాలన్న అత్యాశతో యువత అడ్డదారులు తొక్కుతున్నారు. తక్కువ టైంలో ఒకేసారి రూ.లక్షలు, రూ.కోట్లు సంపాదించాలని ఆశతో అప్పులు చేసి మరీ ఆడుతున్నారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ సంపాదించక అప్పులు చెల్లించవచ్చని, ఆడుతూ పెట్టుబడులు పెట్టి సర్వం కోల్పోతున్నారని, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్స్ ట్రాప్ లో పడి చదువు, కెరీర్ను నాశనం చేసుకుంటున్నారని, ఓ వైపు చేసిన అప్పులతో పాటు పరువు పోతుందన్న భయంతో ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇలాంటి బెట్టింగ్ యాప్ల వల్ల సమాజానికి చాలా నష్టం కలిగిస్తుండటంతో పోలీసులు ఈ బెట్టింగ్ యాప్లపై ఫోకస్ పెట్టారని తస్మాత్ జాగ్రత్త ఆడిన ఆడించిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై మహేష్ అన్నారు.

# సబ్సిడీ రాయితీ పై వ్యవసాయ పరికరాలు

: ఏవో హరికృష్ణ



**సిర్గాపూర్ ఆగస్టు 26(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం, పరిధిలోని రైతులకు వ్యవసాయ అధికారి ఏవో హరికృష్ణ మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ...ప్రజలు, రైతులకు సబ్సిడీ పై అందించే వ్యవసాయ పరికరాలకు రైతులు ధరఖాస్తు చేసుకోగలరని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50 సబ్సిడీ, ఇతర రైతులకు 40 సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ తెలిపారు. సబ్సిడీలో అందించే పరికరాలు బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు/పంపులు, రోటవేటర్లు, సీడ్ కమ్ ఫెర్టీలేజర్ డ్రిల్లులు, డిస్క్ హ్యారో/కల్టివేటర్/ఎంబి ప్లావ్/కేజీ వీల్, పవర్ వీడర్లు, బ్రష్ కటర్లు, పవర్ టీల్లర్లు, మొక్క జొన్న షెల్లెర్లు, స్ట్రా బేలర్ వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తేలిపారు. ధరఖాస్తుకు కావాల్సిన పత్రాలు, ధరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ట్రాక్టర్ సంబంధించిన పరికరాలకు ఆర్సీ జిరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం, రెండు పాస్ ఫోటోలు, సాయిల్ హెల్త్ కార్డ్ (భూసార పరీక్ష పత్రం) తప్పనిసరిగా జతపరచి సంబంధిత రైతు వేదిక లోని క్లస్టర్ ఏఈఓ (లేదా) మండల వ్యవసాయ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# లోక్ ఆధాలత్ లో కేసులను రాజి కుదుర్చుకునే అవకాశం

వచ్చే నెల 13వ తేదీన జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో లోక్ అదాలత్ సీఐ వెంకట్ రెడ్డి




**సిర్గాపూర్ ఆగస్టు 26(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి తన కార్యాలయంలో మాట్లాడుతూ... కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్ మండల, మండల పరిధిలోని ప్రజలకు ముఖ్య గమనిక ఏమనగా వచ్చే నెల 13వ తేదీన నారాయణ్ ఖేడ్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో లోక్ అదాలత్ ఉంది కాబట్టి మీ మీద, మీకు తెలిసిన వాళ్ల మీద, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు అవకాశం వచ్చి నందున రాజీ చేసుకునే ఇరు వర్గాలు ఈ నెల 28 నుండి వచ్చే నెల 13 తేది వరకు పోలీసు స్టేషన్క, కోర్టుకు గానీ హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా కొట్టివేయబడటం (క్లోజ్) చెయ్యడం జరుగును. రాజి కుదుర్చుకునే కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్ఫండ్ కేసులు, భూతగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, అక్రమ రవాణా (ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం మరియు ఇతరములు), పేకాట కేసులు. మొదలైనవి. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్కి, కోర్టు కు రావాల్సి ఉంటుంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సీఐ వెంకట్ రెడ్డి అన్నారు.

## కుక్క కాటు బాధితులను పరామర్శించిన ఆవుల రాజి రెడ్డి



**మాసాయిపేట ప్రజాజ్యోతి ఆగస్టు 26** మాసాయిపేట్ పట్టణంలో ఆదివారం కుక్క కాటుకు గురైన 16 మందిని మెరుగైన చికిత్స నిమిత్తం మెదక్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఇట్టి విషయం తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సోమవారం బాధితులను పరామర్శించారు. జిల్లా ఆరోగ్య వైద్య అధికారులతో మాట్లాడి, బాధితులకు తక్షణమే మందులు, మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆస్పత్రి సిబ్బందిని కోరారు.

## ప్రజా సమస్యలు గాలికి వదిలిన ప్రభుత్వం

యువతకు ఉపాధి కల్పించడంలో విఫల మైన ప్రభుత్వం

రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు దారులకు లోన్స్ ఇవ్వాలి

స్థానిక ప్రజా యువత సమస్యలపై డివైఎఫ్ఐ సర్వే

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అంగంటి వెంకటేష్



**జహీరాబాద్, ఆగస్టు 26(ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విఫల మైందని యువతి యువకుల సమస్యలను ఉపాధి సమస్య పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజా సమస్యలను యువత సమస్యలు పట్టించుకోని పరిష్కారం చేయా లని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళ వారం జహీరాబాద్ అల్లీపూర్ లోని పలు కాలనీలో పర్యటించి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువత, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు నివాసం ఉండే కాలనీలు, బస్తీలలో అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని మురికి కాలువలు రోడ్ల సమస్య పరిష్కారం కావడం లేదని వర్షపు, మురికి నీరు నిలబడి పెద్ద ఎత్తున రోగాల బారిన పడాల్సి వస్తుందని అయినా ప్రభుత్వం పట్టించుకోలేకపోవడం సరైన పద్ధతి కాదని, మరోవైపు యువతి యువకులు ఉపాధి ఉద్యోగాలు లేక అవస్థలు పడాల్సి వస్తుందని యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాస దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒకరికి కూడా ఎందుకు లోన్లు ఇవ్వలేదని ఈ లోన్లు ఇస్తే పెద్దఎత్తున యువతకు స్వయం ఉపాధి కల్పించు కుంటారని అన్నారు. అన్ని రకాల సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమా లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీకాంత్ జహీరాబాద్ పట్టణం కార్యదర్శి జె శ్రీకాంత్ నాయకులు జోన నరేష్ తదితరులు ఉన్నారు.

# హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 26** యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు మంగళవారం రోజున మండల కేంద్రంలోని సీనియర్ నాయకుడు చిలుముల దుర్గారెడ్డి గృహంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు సమావేశానికి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యూరియా సరఫరా లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు ఎలాంటి సమస్యలు వచ్చినా ఫోన్ చేయాలని వెంటనే స్పందిస్తానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కార్యకర్తలకు హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలపై పోరాటం చేయాలన్నారు నాడు కెసిఆర్ ఒక ప్రణాళిక బద్ధంగా యూరియా సరఫరా చేస్తే కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా యూరియా సరఫరా చేయకుండా రైతులకు పంట నష్టం చేస్తున్నారని తెలిపారు ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత బిల్లు వస్తేనే బీసీలకు న్యాయం చేకూర్చినట్టని తెలిపారు స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ నాయకులు గెలిపించుకొని సత్తా చాటాలన్నారు సమిష్టిగా పోరాడాలని తెలియజేశారు కౌడిపల్లి గ్రామ టిఆర్ఎస్ కమిటీసభ్యులను శాలువా కప్పి సత్కరించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామ గౌడ్ సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి మండల ప్రముఖులు మహిపాల్ రెడ్డి ఎల్లం కాంతారావు నాయి కోటి రాజు పూల నవీన్ కుమార్ సందీప్ కుమార్ పురుషోత్తం కిషోర్ గౌడ్ గుంజరి ప్రవీణ్ మండల టిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అందోల్ నియోజకవర్గ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్యానికి శాఖ మంత్రి



నియోజకవర్గ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష

**సంగారెడ్డి , ఆగస్టు 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** అందోల్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల లో జరుగుతున్న నిర్మాణం పనులు, అభివృద్ధి పనుల పై అందోల్ పాలిటెక్నిక్ కళాశాలలో విస్తృతస్థాయిలో మంత్రి సమీక్ష జరిపారు.అందోల్ నియోజకవర్గంలోని విద్యా సంస్థల అభివృద్ధి, మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచించారు. నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థల పరిస్థితులను సమీక్షించి, చర్చించారు. లినియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత విద్యాసంస్థలలో మౌలిక వసతుల బలోపేతంమంత్రి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు పునాదిగా నిలుస్తాయని, అందుకే ప్రతి విద్యాసంస్థలో అవసరమైన సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో పుల్కల్, అందోల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు అందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ, శివ్వంపేట పాలిటెక్నిక్, సంగుపేటలో వ్యవసాయ పాలిటెక్నిక్ వంటి సంస్థల ప్రస్తుత పరిస్థితులు చర్చకు వచ్చాయి. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకుని, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఆక్సాన్ పల్లి, పోతుల బొగడ, బస్వాపూర్‌లోని మోడల్ స్కూళ్లు, అలాగే సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అందోల్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, సింగూర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌లలోని సౌకర్యాల పరిస్థితులపై కూడా విస్తృత చర్చ జరిగింది. విద్యార్థులకు వసతి, ఆహారం, క్రీడా సదుపాయాల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా సూచనలు జారీ చేశారు. లి బుదేరా మహిళా డిగ్రీ పీజీ కళాశాలను మోడల్ తీర్చిదిద్దాలి. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, బుదేరా విద్యాసంస్థ ప్రాధాన్యం పై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఈ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, హాస్టల్లో వసతి సదుపాయాల పెంపు, డార్మెటరీ సౌకర్యాలు, డైనింగ్ హాల్ విస్తరణ, నూతన కిచెన్ పరికరాలు, ల్యాబ్ సామగ్రి వంటి అవసరాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఈ డబ్ల్యు ఐ డి సి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ రవి కుమార్ , రెవిన్యూ , పోలీస్ , వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

## సెప్టెంబర్ 13 వ తారీఖున జహీరాబాద్ నారాయణఖేడ్ కోర్టులో " లోక్ అదాలత్

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.ఎస్. మధుసూదన్ రెడ్డి



**కల్హేర్. 26. ఆగస్టు. ప్రజా జ్యోతి .ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కక్షిదారులకు తెలియజేయునది ఏమనగా. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే కాంప్రమైజ్. రాజీ చేసుకునేందుకు అవకాశం వచ్చినది. రాజీ చేసుకునే ఇరు వర్గాలు ఆగస్టు 28 నుండి వచ్చే నెల 13 వరకు పోలీసు స్టేషన్‌కి గానీ, కోర్టు కి గానీ హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడును.. .యాక్సిడెంట్ కేసులు .కొట్టుకున్న కేసులు.చీటింగ్ కేసులు .చిట్ఫండ్ కేసులు .భూతగాదాలు కు సంబంధించిన కేసులు .వివాహ బంధానికి సంబంధించిన కేసులు .చిన్నచిన్న దొంగతనం కేసులు మొదలైనవి... . అక్రమ రవాణా (ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం మరియు ఇతరములు) .పేకాట కేసులు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్‌కి గానీ,కోర్టు కి గానీ రావాల్సిందిగా కోరుచున్నాం.

## హిందీ పరీక్షల మార్కుల పత్రాలుతీ విద్యార్థు లకు అందజేయుట




**జహీరాబాద్, ఆగస్టు 26(ప్రజా జ్యోతి న్యూస్)** హిందీ ప్రచార సభ హైదరాబాద్ వారు నిర్వహించే ప్రాథమిక పరీక్షలు ఉన్నత పరీక్షల మార్కుల పత్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచే రేగడి ప్రధానోపాధ్యాయురాలు డి.రజినీ దేవి చేతుల మీదుగా ఉత్తీర్ణులు అయిన పాఠశాల విద్యార్థులకు మార్కుల పత్రాలు అంద జేశారని హిందీ ప్రచార సమితి జహీరాబాద్ అధ్యక్షులు ఉమామహేశ్వరి శేరి ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మములో ఉన్నత పాఠశాల పీచే రేగడి ప్రధానోపాధ్యాయురాలు డి.రజిని దేవి మాట్లాడుతూ హిందీ ప్రచార సభ హైదరాబాద్ వారు నిర్వహించే పరీక్షలలో మా పాఠశాల నుండి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు రాజేశ్వరి, సంధ్యారాణి, జోయా వేగం, భాను ప్రియ, జెస్సి, శ్రీనిధి, సంజన, సంతోష్ పూర్వ విద్యార్థులైన శిరీష, మహేశ్వరి లను ప్రశంసిస్తూ వారి ప్రతిభను కొని ఆడారు. ఈ పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే కనీసం తెలుగు హిందీ ఇంగ్లీషు భాషలు నేర్చుకో వాలన్నారు. హిందీ మన జాతీయ భాష మనమందరము ఎక్కువగా మాట్లాడే భాష హిందీ. భారత దేశంలోఎక్కువ శాతం హిందీ భాషను మాట్లాడేవారు ఉన్నారు. ఈ భాషను సులువుగా నేర్చుకోవచ్చు అన్నారు. ఈ సంస్థ ద్వారా నిర్వహించే పరీక్షలలో మన పాఠశాల నుండి ఎక్కువ విద్యార్థులు పాల్గొని హిందీ భాషపట్ల ఉన్న తమ ప్రతిభను చాటాలన్నారు .ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శ్రీమతి డి.రజినీ దేవి తో పాటు పాఠశాల సహ ఉపాధ్యాయులు షేక్ వలి, గురు లింగయ్య, ఎల్ సి మేడం, పద్మయ్య, శరణప్ప, స్వాతి మేడం, హెప్సిబా మేడం పాల్గొన్నారు

# కౌడిపల్లి బీఆర్ఎస్ నూతన గ్రామ అధ్యక్షుడిగా బీసా పురుషోత్తం

?యూత్ గ్రామ అధ్యక్షునిగా మంగళపర్తి సందీప్ కుమార్.

?కోశాధికారిగా పోల నవీన్ కుమార్

? నూతన కార్యవర్గాన్ని అభినందించిన సునీత లక్ష్మారెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 26** కౌడిపల్లి మండల కేంద్రం లో బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కౌడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిలుముల దుర్గారెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా బీసా పురుషోత్తం , ఉపాధ్యక్షులుగా సంగప్ప, వడ్ల శేఖర్, అజ్మీర రమేష్, ప్రధాన కార్యదర్శి మసనగారి హరీష్ కుమార్, కోశాధికారిగా పోల నవీన్ కుమార్, సహాయ కార్యదర్శిగా దశరథ్ గౌడ్, యూసుఫ్, ప్రచార కార్యదర్శులుగా డబ్బి ఏసు, జట్టి మహేష్, గోవిందుపల్లి నర్సింలు, శ్రీకాంత్ ,నాగరాజు బిస నర్సింలు. యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా చిలుముల రాజిరెడ్డి, యూత్ గ్రామ అధ్యక్షులుగా మంగళపర్తి సందీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్ గౌడ్, మహిళా విభాగం గ్రామ అధ్యక్షురాలిగా గొల్ల కొమరమ్మ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సునీత లక్ష్మారెడ్డి అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా సునీత రెడ్డిని శాలువాలతో నూతన కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అందరినీ ఏకతాటిపైకి తెచ్చి స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మైపాల్ రెడ్డి, ,ఎల్లం, ,రాజు నాయక్ ,కిషోర్ గౌడ్, ప్రవీణ్ కుమార్ ,పోల నవీన్ కుమార్ ,సందీప్ కుమార్ , సత్యం గౌడ్ , గౌ రెడ్డి, మోహన్ నాయక్, కాంత రావు , వడ్రే సుధాకర్ , నాయికోటి శ్యాంసుందర్ , సంతోష్ గౌడ్, మర్రి, శ్రీనివాస్, మైబూబ్, ప్రతాప్ గౌడ్, మంత్రి యాదగిరి, యేసు గౌడ్, రాజు ,రవి సాగర్, ఆంజనేయులు, పొచయ్య, పోచగౌడ్, యాదుల్ ,మీనాజ్, నవీన్, రవి సాగర్ ,మాధవ రెడ్డి, ప్రతాప్ గౌడ్ శివరాజ్, రాయగిరి, , జగన్ నాయక్ , కుత్బోద్దీన్, శేఖర్, రాయగిరి గౌడ్, రాములు, తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన త్రిషమ్మ



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామం పంచాయతీలోని పోగులవెంకటాపూర్ గ్రామానికి చెందిన యువజన నాయకులు సంద్రుగు మహేష్ తండ్రి సంద్రుగు చిన్న దుర్గయ్య ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని గతంలో రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్, దామోదర్ రాజనర్సింహ కుమార్తె త్రిషమ్మ వారి కుటుంబానికి వైద్య ఖర్చులను చెల్లించి వారిని ఆదుకున్నారు. నేడు దుర్గయ్య మరణ వార్త తెలుసుకొని అంత్యక్రియలకు తక్షణ సహాయంగా 15000/- రూపాయలు అందించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అండగా ఉంటామని త్రిషమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్ గౌడ్ , సీనియర్ నాయకులు చాతగిరి కిష్టయ్య ,సర్వాణి లక్ష్మణ్, కొట్టి ప్రవీణ్ ,సీనియర్ నాయకులు ,పీ ఏ సీ ఎస్ డైరెక్టర్ పాల్వంచ నరేందర్ , ఎల్లంపల్లి మాజీ సర్పంచ్ రామయ్య ,గ్రామ కాంగ్రెస్ నాయకులు గోపాల్ గౌడ్ , శంకరయ్య, సంద్రు రాములు, ఈశ్వరయ్య, భాస్కర్, రాజు సురేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ మహిళ రైతులకు 50 శాతం రాయితి.

ఇతరులకు 40 శాతం రాయితీపై

వ్యవసాయ పరికరాలకు

నారాయణఖేడ్ డివిజన్ లో రైతులు దరఖాస్తు చేసుకోగలరు

. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు

కే నూతన్ కుమార్.



**కల్హే ర్. 26. ఆగస్టు. ట(ప్రజా జ్యోతి.. ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన 2025 సంవత్సరానికి రైతులకు అందించే వ్యవసాయ పరికరాలకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని కె. నూతన్ కుమార్ నారాయణఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు తెలిపారు. నారాయణఖేడ్ డివిజన్ లోని అన్ని గ్రామాల రైతులు వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా ల రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వనున్నట్లు నారాయణఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. నూతన్ కుమార్ తెలిపారు. నారాయణఖేడ్ డివిజన్ కి కేటాయించిన వ్యవసాయ పరికరాలు 1. 1731 బ్యాటరీ స్ప్రేయర్లు2. 230 పవర్ స్ప్రేయర్లు/పంపులు 3. 85 రోటవేటర్లు 4. 21 సీడ్ కమ్ ఫెర్టిలేజర్ డ్రిల్లులు 5. 141 డిస్క్ హ్యారో/కల్టివేటర్/ఎంబి ప్లావ్/కేజీ వీల్ 6. 25 పవర్ వీడర్లు 7. 21 బ్రష్ కట్టర్ 8. 20 .పవర్ టిల్లర్ 9. 8 .మెయిజ్ షెల్లర్ 10. 10 స్ట్రా బైలర్ మొత్తం 2295 పనిముట్లు ఉన్నాయని తెలిపారు దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకున్న అనంతరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది, ఈ కమిటీ కన్వీనర్ గా మండల వ్యవసాయ అధికారి, సభ్యులుగా తహసీల్దార్, ఎంపిడిఓలు వ్యవహరించనున్నారు. దరఖాస్తుకు కావాల్సిన ప్రతులు, దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ట్రాక్టర్ సంబంధించిన పరికరాలకు ఆర్ సి జిరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం, 2 పాస్ ఫోటోలు, నెల సారానికి సంబంచిందిన సాయిల్ హెల్త్ కార్డును తప్పనిసరిగా జతపరచి సంబంధిత రైతువేదిక లోని క్లస్టర్ ఏ.ఈ.ఓ.లేదా మండల వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతులు దరఖాస్తు చేసుకోవాలి

# అద్భుత జీవితం వెనుక కష్టాల కడలి.

స్త్రీ సమానత్వ దినోత్సవ ఉదాహరణ. కానిస్టేబుల్ గంగామణి ..



**కల్హే ర్. 26. ఆగస్టు ట(ప్రజా జ్యోతి... ఈ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ గంగామణి పలువురికి ఆదర్శంగా నిలిచారు. వైవాహిక జీవితంలో ఎదురైన కష్టాలను అధిగమించి, పట్టుదలతో చదివి కానిస్టేబుల్గా ఉద్యోగం సాధించారు. కష్టాల పల్లకిలో ఎదురీత ఎన్నో వర్ణాతీత అనంతరం పిల్లను బాగా చదివించి కుమారుడు నవీన్ చంద్రను ఎస్.ఐ.గా, కూతురు శ్రీజను కానిస్టేబుల్ తీర్చిదిద్దారు. కుటుంబం మొత్తం పోలీస్ శాఖలో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. స్త్రీ సమానత్వం అన్న పదానికి మొదటి హక్కు మాతృమూర్తి అయిన మహిళా మూర్తి కానిస్టేబుల్ గంగామణికి దక్కుతుందని ప్రజల వక్తలు అభిమానులు నేటి సమాజంలో కష్టాలను భరించలేని వారు ఆదర్శంగా తీసుకొని ముందు నడవగలరని ప్రజలు కోరుకుంటున్నానుద

# జోగిపేట మాజీ సర్పంచ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి దామోదర్





**ఆందోలు, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి):** జోగిపేట మాజీ సర్పంచ్, దివంగత కాంగ్రెస్ నేత డాకూరి గాలయ్య 35 వ వర్ధంతి సందర్భంగా జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన వర్ధంతి వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దివంగత గాలయ్య చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీసీబీ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, ఏఎంసి చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రవీణ్, దుర్గేష్, చిట్టిబాబు, శంకర్, నాగరాజు, వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్కాపూర్ చెరువును పరిశీలించిన అధికారులు

కొండాపూర్ ప్రజా జ్యోతి



మండల పరిధిలోని మల్కాపూర్ చెరువును మంగళవారం తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో సత్తయ్య,ఎస్సై సోమేశ్వరి, ఇరిగేషన్ ఏఈ సుమంత్ రెడ్డిలతో కలిసి వినాయక నిమజ్జనాలకు ముందస్తుగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నిర్వాకులు వినాయకుని నిమజ్జనం చేసేటప్పుడు చెరువు వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే మద్యం సేవించి చెరువు ప్రాంతాలకు నిమజ్జనం కొరకు రాకుండా ఉండాలని అన్నారు. ఎస్సై సోమేశ్వరి మాట్లాడుతూ వినాయక మండపాల వివరాలు ఆన్లైన్లో నేటి వరకు చేసుకొని వారు తప్పకుండా చేసుకోవాలని సూచించారు. చెరువుకు సంబంధించి ఎలాంటి ఏర్పాట్లు అవసరమో చెరువు చైర్మన్, తెలుసుకోవడం జరిగిందన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి రఘు, పంచాయతీ సిబ్బంది కూడా ఉన్నారు.

# ఆందోలులో మొదలైన సాండ్ బజార్

-ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ
-మార్కెట్ ధరతో పోలిస్తే ఒక మెట్రిక్ టన్ కి 1500 వరకు ఆదా
-ప్రతి ఇందిరమ్మ లబ్ధిదారునికి రూ.50,000 లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు
-ఇకపై సాండ్ మాఫియా చేతుల్లో ఇసుక ఉండదు
-లబ్ధిదారులను కాపాడుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం
-సాండ్ బజార్ ప్రారంభోత్సవం సందర్భంగా వైద్యారోగ్య మంత్రి దామోదర్



**ఆందోలు, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి):** ఆందోలులో సాండ్ బజార్ మొదలైంది. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అందోలులోని సంగుపేట వద్ద సాండ్ బజార్ ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సాండ్ బజార్ కాన్సెప్ట్ దేశంలోనే మొదటిసారి మన రాష్ట్రంలో ప్రారంభించాం. మన జిల్లాలో మొదటగా మన ప్రాంతంలో సంగుపేటలో సాండ్ బజార్ ప్రారంభించినట్లు తెలిపారు. సాండ్ మాఫియా చేతిలో ఉండకూడదు. లబ్ధిదారులను కాపాడుకోవాలి. మార్కెట్ గాని బ్లాక్ మార్కెట్ లో గాని ఇసుక కొనుగోలు జరగకూడదు. స్వతహాగా ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకు విక్రయించాలనే సదుద్దేశంతో సాండ్ బజార్లు ప్రారంభించాం. ఈ సాండ్ బజార్ల ద్వారా లబ్ధిదారులకు మెట్రిక్ టన్ ఇసుకను రూ. 1200 లకే అందిస్తున్నట్లు తెలిపారు. ఇవాళ మార్కెట్లో మెట్రిక్ టన్ ధర 2300 నుంచి 2600 మధ్య పలుకుతుంది. లబ్ధిదారులపై పడుతున్న ఈ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చొరవ తీసుకొని తన వంతు బాధ్యతగా లబ్ధిదారునికి కనీసం 50 వేల రూపాయలు పొదుపు చేకూరే విధంగా ఇందిరమ్మ ఇంటికి అవసరమైన ఇసుకను అందించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఇంటి నిర్మాణ ఖర్చుల్లో 50 వేల రూపాయలు మిగలాలి అనే సదుద్దేశంతో ఈ 'సాండ్ బజార్లు' అనే కార్యక్రమాన్ని మన ప్రజా ప్రభుత్వం మొదలు పెట్టిందన్నారు. జిల్లాలో మొదటి సాండ్ బజార్ ఆందోలులో.. మన జిల్లాలో సాండ్ బజార్ మొట్టమొదట మన ప్రాంతంలో సంగుపేటలో ప్రారంభించాము. సాండ్ బజార్ల ను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగపర్చుకోవాలని మంత్రి దామోదర కోరారు. మన ప్రాంతానికి సుమారు 3500 ఇండ్లు, అందులో జోగిపేట అందోల్ ప్రాంతానికి 185 ఇండ్లు, ఈ 185 ఇండ్లల్లో సుమారు 112 ఇండ్లు చొరవ తీసుకుంటున్నాం. పెరిగిన ధరలతో ఏ లబ్ధిదారులు అయితే ఇల్లు మంజూరు అయి కట్టలేకపోతున్నారో అలాంటి వారికి ఈ సాండ్ బజార్ ద్వారా ఇసుక తక్కువ ధరకే లభిస్తుంది అనే భరోసా కలుగుతుంది. ఇందిరమ్మ ఇల్లు ఎట్లుంటదో ఏమో? మాకు సరిపోతదా లేదా? మేము కట్టగలుగుతామా లేదా? పైసలు ఉంటవా లేవా? ఇలాంటి కొన్ని కారణాలవల్ల ఏ లబ్ధిదారులైతే తమ ఇంటి నిర్మాణం చేపట్టే విషయంలో సందిగ్ధంలో ఉన్నారో అట్టి సందేహాలన్నీ మెల్లగా పటాపంచలవుతున్నాయి. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు లబ్ధిదారులకు త్వరితగతిన అందుతున్నాయి. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలనుకునే లబ్ధిదారుల సందేహాలన్నీ నెమ్మది నెమ్మదిగా తొలగిపోతున్నాయి. సమయానికి పేమెంట్ వస్తుంది. ఇసుక తక్కువ ధరలో లభిస్తుంది. ప్రభుత్వమే బాధ్యత తీసుకొన్నది. అనే ఒక పాజిటివ్ సంకేతం తో లబ్ధిదారుల్లో ఇల్లు కట్టుకోవాలని ఆసక్తి పెరిగింది. ఎవరైతే ముందుకు వచ్చి సొంత ఇంటిని కట్టుకోవాలనే తపన ఉందో అటువంటి వారికి కచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తాము. ఎవరు నిరాశ చెందే అవసరం లేదు. ఇల్లు కట్టుకోవాలనేది ప్రతి కుటుంబం కల ఆ కల సాకారమయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి దామోదర అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. సాండ్ మాఫియా కు చెక్ పడినట్లేనా? తెలంగాణ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్రవ్యాప్తంగా జోరుగా కొనసాగుతుండడంతో ఇసుక ధరలకు రెక్కలు వచ్చాయి. సాండ్ మాఫియా ఇష్టా రీతిన ధరలు పెంచి అమ్మకాలు చేపడుతుంది. గతంలో మెట్రిక్ టన్ను ధర రూ.1200 నుంచి రూ.1600 ఉండగా ప్రస్తుతం మార్కెట్లో మెట్రిక్ టన్ను ధర రూ.2600 పలుకుతుంది. పెరిగిన ధరలను నియంత్రించాలనే సదుద్దేశంతో ప్రజా ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో అయ్యే ఖర్చులను తగ్గించే ప్రయత్నం హర్షించదగ్గ విషయం. అయితే ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యతో సాండ్ మాఫియా కు చెక్ పడుతుందా? అనేది వేచి చూడాలి. సాండ్ బజార్లలో దళారులు చేతివాటం చూపెట్టే అవకాశం లేకపోలేదు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరేలా అధికారులు చర్యల ఏ మేరకు ఉంటాయో వేచి చూడాలి.

# నానో యూరియాతో పర్యావరణానికి ప్రయోజనం

: శివప్రసాద్
జిల్లా వ్యవసాయ అధికారి



**సంగారెడ్డి , ఆగస్టు 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** నానో యూరియా రైతు మిత్రుడు, పర్యావరణ సంరక్షకుడు అని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ, ఇఫ్కో ఆధ్వర్యంలో మంగళవారం చౌటుకూరు మండల కేంద్రం లోని రైతులతో నానో యూరియా వినియోగంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న నానో యూరియా రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో నానో యూరియా తయారు చేసి రైతులకు అందుబాటులో ఉంచుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి, రైతులు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. నానో యూరియా ప్రస్తుతం రైతుల జీవితాలను మార్చే సాంకేతిక ఆవిష్కరణగా నిలుస్తోంది అన్నారు. నానో టెక్నాలజీ ఆధారంగా తయారైన ఈ ఎరువు వాడకం వల్ల పంట దిగుబడులు పెరుగుతాయి, భూమి సారవంతం అవుతుందన్నారు., రైతుల ఖర్చులు తగ్గుతాయి అన్నారు. నానో యూరియా అనేది యూరియాను నానో టెక్నాలజీ ద్వారా ద్రవరూపంలో తయారు చేసిన ఎరువు. సాధారణ యూరియా, నానో స్థాయిలో (20 50 నానోమీటర్ల పరిమాణం) మార్చి, స్ప్రే రూపంలో వాడేలా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యంతో ముందుకు సాగాలి.



**అల్లాదుర్గం ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. విద్యార్థులు చదువుపై ఆసక్తి శ్రద్ధ కలిగి ఉండాలని, భవిష్యత్ లక్ష్యంతో ముందుకు సాగాలని బంగారు తల్లి ఫౌండేషన్ మోటివేటర్ కిషోర్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని ముస్లపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బంగారు తల్లి పౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో నడవడిక ,క్రమశిక్షణ, తో పాటు భవిష్యత్తు లక్ష్యం, విలువలు, గౌరవ మర్యాదలు అలవర్చుకోవాలని సూచించారు. ఎల్లవేళల ఆత్మశైర్యం పెంపొందించుకొని, విద్యార్థులు చదువుల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్, ఉపాధ్యాయులు జనార్ధన్, సంజీవయ్య, ఆంజనేయులు , దీన, అరుణ రాజరత్నం, రుక్మిణి, క్రాంతి కుమారీ, శ్రీకాంత్, సంతోష్, దేవానంద్, దుర్గయ్య , జయమ్మ, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారికి సంగారెడ్డి జిల్లా పోలీసుల సూచనలు

ఎస్. ఐ. కల్హే ర్. ఎస్. మధుసూదన్ రెడ్డి



**కల్హే ర్. 26. ఆగష్టు ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ శాఖ సంబంధిత లింక్ ద్వారా పోలీసులకు ముందస్తు సమాచారం తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. జనజీవనానికి అంతరాయం కలిగే విధంగా రోడ్లపై, కాలిబాటలపైన మండపాలు ఏర్పాటు చేయ్యరాదు. గణేష్ మండప నిర్వాహకులు విద్యుత్ సరఫరాకై విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి. భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాలి. మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. భారీ శబ్దంతో కూడిన లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాట్లకు అనుమతి లేదు, ఎవరైనా లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. విద్య సంస్థలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద, ప్రార్థనా మందిరాల వద్ద పెద్ద శాబ్దాలతో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయరాదు. ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాక్యలు చేయడం, పాటలు పెట్టడం వంటివి చేయరాదు. గణేష్ మండపాల వద్ద టపాకాయలను, మందుగుండు సామాగ్రిని ఉంచరాదు, మండపాల వద్ద కరెంట్ పోయినా, ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలి. మండపాల వద్ద సి.సి.టివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద లక్కీ లాటరీ లేదా బలవంతపు చందాలు చేయకూడదు.

# బేస్ లైన్ టెస్ట్ ఆధారంగా విద్యార్థులను గుర్తించాలి

ఎంఈఓ. సత్యనారాయణరావు..

**కొల్చారం... ఆగస్టు 26:( ప్రజాజ్యోతి)** బేస్ లైన్ టెస్ట్ ఆధారంగా విద్యార్థులను గుర్తించాలని మండల విద్యాధికారి సత్యనారాయణ రావు సూచించారు. మంగళవారం నాడు మండల పరిధిలోని పిఎస్, యుపిఎస్, ప్రధానోపాధ్యాయులకు టీచర్ సపోర్ట్ గ్రూప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మాట్లాడుతూ బేస్ లైన్ టెస్ట్ ఆధారంగా పిల్లలను గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా ఒక రిజిస్టర్ లో నమోదు చేయాలి అన్నారు. తరగతి వారీగా సబ్జెక్టు వారీగా నమోదు చేసి ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారిని ప్రత్యేకంగా చదువులో సామర్థ్యాన్ని గుర్తించేలా కృషి చేయాలని సూచించారు. పిల్లల నమోదు ప్రతిరోజు పెరిగే విధంగా చూడాలని లర్నింగ్ గ్యాప్ ని అధిగమించడానికి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అధిగమించే విధంగా రోజువారి కార్యక్రమాలలో భాగంగా వారికి శిక్షణ ఇవ్వాలని అన్నారు. 20 రోజుల ప్లాన్లో భాగంగా రోజువారి షెడ్యూ లో తెలుగు, ఇంగ్లీషులో అక్షరాలు , ధ్వని గుర్తింపు మరియు గణితంలో సంఖ్యామానము గణిత ప్రక్రియలు నేర్చుకునే విధంగా



అందరూ ఉపాధ్యాయులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, కొల్చారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రేవతి దేవి, మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ సీఆర్పీలు సిహెచ్ సాయికుమార్, శ్రీనివాస్, మండల వనరుల కేంద్రం సిబ్బంది రాజశేఖర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి.....

కొల్చారం..... ఆగస్టు 26 :(ప్రజాజ్యోతి) ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నాడు మండల పరిధిలోని రంగంపేట శ్రీ శ్రీ శ్రీ మదనానంద స్వామి ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామిని దర్శించుకుని స్వామి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సమృద్ధిగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. భగవాన్ నామస్మరణతో అంతా మేలు కలుగుతుందని ఆయన వెల్లడించారు. అనంతరం మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన లింగన్న గారి ప్రవీణ్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పట్టా పొందడంతో ప్రవీణ్ రెడ్డిని మాధవానంద స్వామి ఆశ్రమ ఆవరణలో శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, మధుసూదన్ రెడ్డి, అల్లు మల్లారెడ్డి, రమేష్, శ్రీశైలం, గౌండ కృష్ణ, రామ్ రెడ్డి, వెంకట్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, మంద నాగయ్య, అశోక్, అంజా గౌడ్, జనార్ధన్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దైవభక్తితో పాటు దేశభక్తిని పెంపొందించిన పండగ వినాయక చవితి

-వినాయక మండపాల్లో లోకమాన్య బాలగంగాధర్ తిలక్, చత్రపతి శివాజీ మహారాజ్ ల చిత్రపటాలు ఏర్పాటు చేయాలి

-బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపనపల్లి శివశంకర్

**అందోలు, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి):** దైవభక్తితో పాటు దేశభక్తిని పెంపొందించిన పండగ వినాయక చవితి అని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపనపల్లి శివశంకర్ అన్నారు. ప్రతి భారతీయుడిలో హిందుత్వ భావాలు రావాలని సనాతన ధర్మ పరిరక్షణకు హిందువులంతా ఏకం కావాలనే, సనాతన ధర్మమైన హిందూ ధర్మం పరిరవిల్లాలని యువకులలో దేశభక్తి, దైవభక్తి మరియు ఐకమత్యం పెంపొందించాలని స్వాతంత్ర సంగ్రామంలో భాగంగా లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాలను 1893 లో, అఖండ భారతదేశాన్ని హిందూ రాష్ట్రంగా మలచిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవాలను 1895లో జరిపించారు. ఆ సాంప్రదాయాన్ని మనం నేటికి కొనసాగిస్తున్నాం. వినాయక మండపాలను నిర్వహించే హిందూ బంధువులందరికీ చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని లోకమాన్య బాలగంగాధర్ తిలక్ చిత్రపటాన్ని గణపతి మంటపాల్లో ఉంచి, గణపతి ఉత్సవాలు ప్రారంభమైన స్వాతంత్ర సంగ్రామ సందర్భాన్ని అందరికీ తెలియజేసేందుకు కృషి చేయాలని కోరారు. గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుతూ పట్టణ వాసులకు వినాయక




చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రాచలం పాదయాత్ర చేసిన వేణుమాధవ్ కు సన్మానం.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** లోక కల్యాణర్థం భద్రాచలం వరకు పాదయాత్ర చేసి తిరిగి స్వస్థలానికి వచ్చిన నెమలి కొండ వేణుమాధవ్ కి అనంత సాగర్ రామాలయం లో మాజీ ఎంపీటీసీ సద్గుణ, కాంగ్రెస్ నాయకులు గురురాజ్, అనిల్ కుమార్, మంజీర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. జైపాల్, టియుడబ్లుజె మండల్ నాయకుడు పొన్న. మహేష్ కుమార్ రామభక్తులు దయసాగర్, ప్రశాంత్, వీరేశం, పూజారి రాఘవేందర్ లు పాల్గొన్నారు.

## ఇంటింటికి మట్టి గణపతులను పంపిణీ చేసిన కౌన్సిలర్ చిట్టిబాబు

-కాలుష్యాన్ని నివారించడానికే మట్టి గణపతుల పంపిణీ



**ఆందోలు, ఆగస్టు 26, (ప్రజా జ్యోతి):** అందోలు- జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు పరిధిలో ఇంటింటికి మట్టి గణపతులను వార్డు కౌన్సిలర్ చిట్టిబాబు మంగళవారం పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని అన్నారు. తనకు ఘనపయ్య పై ఉన్న భక్తి, పర్యావరణం పై ఉన్న అవగాహనతో వార్డులోని ప్రతి ఇంటికి మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పండగ సందర్భంగా పర్యావరణానికి హితమైన మట్టి గణపతులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చూడాలని, దైవభక్తితో పాటు ప్రకృతి ఆరాధకులుగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. విఘ్నాలు తొలగించే గణనాథుడిని ప్రతిష్టించి నిష్ఠగా కొలిచే వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా అందోల్ జోగిపేట ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మట్టి వినాయకులుతో శ్రీవేద విద్యార్థులు వినూత్న ప్రదర్శన

విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ప్రధానోపాధ్యాయులు బి. అఖీల్



**సిర్గాపూర్ ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శ్రీవేద పాఠశాల విద్యార్థులు సోమవారం పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను తయారు చేసి ప్రదర్శించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మట్టి వినాయకుడిని పూజించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. అఖీల్ సూచించారు. వినాయకులను తయారు చేసిన విద్యార్థులను ఆయన అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన యాదగిరిని పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి



**కొల్చారం. ఆగస్టు 26 :( ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని రంగంపేట గ్రామానికి చెందిన లింగాపురం యాదగిరి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంట్లో ఉన్న లింగాపురం యాదగిరి నీ మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. అధైర్య పడొద్దు తొందరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, మాజీవైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి. రంగంపేట మాజీ సర్పంచ్ సుజాత రమేష్, తుక్కాపూర్ సర్పంచ్ మాధవి శ్రీశైలం, వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, తలారి మల్లేష్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, రాంపూర్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, రంగంపేట పిఏసిఎస్ డైరెక్టర్ లింగన్న గారి ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్, లలిత, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేశం, పైతర మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, చిన్నగనాపూర్ పిఏసిఎస్ చైర్మన్ నాగయ్య, గణపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలక ప్రభాకర్, నాయకులు రమేష్, రాజు, అంజా గౌడ్, జనార్దన్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ.

ం ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి.

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 26:** శివ్వంపేట మండలం దొంతి గ్రామ వాస్తవ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి మట్టి వినాయకుల ప్రతిమలను గ్రామ ప్రజలకు అందించడం జరుగుతుంది.అదేవిధంగా ఈ సంవత్సరం కూడా సుమారుగా 500 మట్టి విగ్రహాలను తయారు చేయించి గ్రామస్తులకు అందించడానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా వినాయక చవితి శు భాకాంక్షలు తెలియజేస్తూ మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం, పాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను ప్రతిమలను వాడడం వల్ల చెరువులో నిమజ్జనం చేయడంతో చెరువులో నీరు కలుషితమై అందులో ఉండే చాపలకు వాడు జరుగుతుందని, ఆ నీళ్ల అనేక వ్యాధులకు దారి తీస్తాయని, పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మట్టి వినాయకుని పూజించి మొదటి పూజ్యుడైన వినాయకుని ఆశీస్సులు పొందాలని, మన అందరి పై ఎల్లవేళలా వినాయకుడి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు, మట్టి వినాయకుల ప్రతిమలను పంచునటువంటి శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ను శాలువతో సత్కరించి ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఆధ్యాత్మిక, దేవచింతన కార్యక్రమాలను నిర్వహించడంలో శ్రీనివాస్ గుప్తా ముందుంటారని వారు అన్నారు. భవిష్యత్ రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాలని శ్రీనివాస్ గుప్తాను అభినందించడం జరిగింది. అలాగే శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దొంతి గ్రామంలోని ప్రధాన రహదారిని బాగు చేయాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. రోడ్డు విషయంపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే రోడ్డు బాగు చేయిస్తానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, గొర్రె వెంకటరెడ్డి,దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లాయక్, వంజరి రాహుల్, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**నంగునూరు( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మెదక్ బిజెపి ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాను సారం నంగునూరు ఎమ్మార్వో కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల బిజెపి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అదే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, మండల వ్యాప్తంగా గ్రామాల్లో స్థానిక సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారని, పారిశుద్ధ్యం పడకేసిందని, ట్రాన్స్ఫార్మర్ల విషయంలో రైతులు ఇబ్బంది ఎదుర్కొంటూ ఉన్నారు. పాఠశాలల్లో, సాంఘిక గురుకుల పాఠశాలలో సమస్యలు విలయ తాండవం చేస్తూ ఉన్నాయని అని, విద్యార్థుల భౌతి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ హాస్టల్లో పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి, బండి సతీష్, రత్నాకర్ రెడ్డి, సతీష్ గౌడ్, నరేష్, రజనీకార్ రెడ్డి కృష్ణా శ్రీనివాస్ గౌడ్, యాదగిరి,గంధం పరమేశ్వర్ రెడ్డి,కిషోర్ పాల్గొన్నారు

## పర్యావరణాన్ని రక్షించాలని మట్టి గణపతి తయారీ పై విద్యార్థులకు అవగాహన



**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ఉద్దేశంతో చిన్న శంకరంపేట మండలం చందాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి విద్యార్థులకు మట్టి గణపతి తయారీపై అవగాహన కలిగించారు పిఒపి తో తయారుచేసిన వినాయకుల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని మట్టితో చేసిన వినాయకులనే తయారుచేసి పూజించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సంఘాన్ని బలోపేతం చేస్తా.. బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తా!



ంసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశం

**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** సంఘాన్ని బలోపేతం చేస్తా, బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తా సంఘ సమస్యలపై అందరిని కలుపు కొని పోరాటం చేస్తానని నూతనంగా ఎన్నికైన టీఎస్ హెచ్ఎంఎల జిల్లా అధ్యక్షుడు పి. వెంకటేశం అన్నారు. సోమవారం చిన్న శంకరంపేటకు వచ్చిన సందర్భంలో స్థానికవిలేఖలతో మాట్లాడారు. పిఎస్ హెచ్ఎం లకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుకు కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ అధికారాము ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51 ఫిట్మెంట్ ఇవ్వాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భక్తజనులందరికి వినాయక చవితి శుభాకాంక్షలు.

పర్వాలు కురుస్తున్న వేళ విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండాలి.

బి ఆర్ ఎస్ యువ నాయకులు పడమటి అనంత్ రెడ్డి.




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల ప్రజలందరికీ వినాయకచవితి పండుగ సందర్భంగా గుంతపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పడమటి అనంతరెడ్డి మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.తొలి పూజలందుకునే వినాయకుడు విఘ్న నివారకుడే కాదు.. సకల కళలకు, విజ్ఞానానికి మూల స్వరూపుడు. అలాంటి వినాయకుడిని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో పూజించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వినాయక మండపాల నిర్వాహకులు విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండాలని వినాయక చవితి పండగ శాంతియుతంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అన్నారు. మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 26** కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ రోజు యూరియా కొరత ఏర్పడింది అని వచ్చిన యూరియాను సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలంలో రైతులకు ఇబ్బంది కలగకుండా సంబధిత అధికారుల సహాయంతో నేరుగా రైతులకు అందించాల్సిందిగా చూడాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ గారిని, జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి గారినీ కాంగ్రెస్ నాయకులు కోరగా వారి ఆదేశానుసరం అల్లీపూర్ రెవెన్యూ, అల్లీపూర్ రైతు వేదిక క్లస్టర్ పరిధిలో ఉన్న కిష్టాపూర్, చెల్కలపల్లి, కాసారం పల్లీ, కొత్తపల్లి, రంగాయిపల్లి, ఎల్లాయిపల్లి, కమ్మర్లపల్లి, మైలారం, బిక్కబండ, కొండెంగలకుంట ఇలా అన్ని గ్రామాల రైతులకు అల్లీపూర్ రైతు వేదికలో టోకెన్ ఇస్తే అది ఓర్చుకోలేని హరీష్ రావు టోకెన్స్ ఇచ్చిన అధికారిని సస్పెండ్ చెయ్యాలని అనడం సిగ్గుచేటు అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ మాట్లాడుతూ హరీష్ రావు నేరుగా మానుకోవాలన్నారు రైతులపై చిత్త శుద్ధి ఉంటే అల్లీపూర్ సొసైటీ లో అవినీతికి పాల్పడిన చైర్మన్ ను పదవి నుంచి తొలగించాలని అన్నారు అంతేకాకుండా గతంలో జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న కొండ సురేఖ చిన్నకోడూరు మండలంలో వివిధ గ్రామాలకు గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు,సిసి రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీలు, హైమాక్స్ లైట్స్ ఇలా అన్ని రకాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని నియోజకవర్గ ఇంచార్జి



పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు అందుకుగాను మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తే బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం సిగ్గుచేటు అన్నారు. మరియు చిన్నకోడూరు కు రైలు వస్తే హరీష్ రావు తెచ్చాడని పాలాభిషేకాలు చేపించుకునే ఈ హరీష్ రావు మరీ రైతులకు యూరియా ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఉడుత ప్రశాంత్, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుకోర్రి శంకర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, నాయకులు బెజ్జంకి అనిల్, మోహన్, శానకొండ రాజు, తిరుపతి రెడ్డి, అనిల్,రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో పనిచేసే వారికి గుర్తింపు లేదు

**నంగునూరు (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గోనెపెల్లి శివప్రసాద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి శ్యామ్ మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగింది. విలేకరుల సమావేశంలో శివ ప్రసాద్ గౌడ్, సాయి శ్యామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీలో చేరడం జరిగిందని, ప్రతి క్లిష్ట పరిస్థితిలోనూ పార్టీ ప్రయోజనాల కోసం కష్టపడి పని చేయడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కార్యకర్తల కష్టాన్ని దోచుకొని పదవులు పొందుతవన్నారు. నంగునూరు మండలానికి చక్రధర్ గౌడ్ సొంత డబ్బులు 20 లక్షల వరకు ఖర్చు చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్



పార్టీలో కష్టపడే కార్యకర్త కు గుర్తింపు లేకపోవడంతో అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని అన్నారు. తదుపరి కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామని అన్నారు

# విద్యుత్ స్థంబాలకు కట్టిన కేబుల్ తొలగించవద్దు

**సిద్దిపేట, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):**-సిద్దిపేట పట్టణంలో విద్యుత్ స్తంభాలకు కట్టిన కేబుల్ లను విచక్షణ రహితంగా తొలగించడం బాధాకరమని సిద్దిపేట జిల్లా ఎస్ఎస్వి కేబుల్ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్ చందర్ యాదవ్, బాబు, కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా జిల్లాలో వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా వినోద సేవలు అందిస్తున్నామన్నారు. పట్నంలోని విద్యుత్ స్తంభాలకు



కట్టిన కేబుల్ లను తొలగించవద్దని కోరుతూ మంగళవారం విద్యుత్ భవన్లో ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రమోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యుత్ స్తంభాలకు కట్టిన కేబుల్ లను విచక్షణ రహితంగా తొలగించవద్దని, తమకు పది రోజులు సమయం ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగిస్తామన్నారు ఎక్కడైనా విద్యుత్ స్తంభాలకు ఇబ్బందికర పరిస్థితులు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఇలా ఒక్కసారిగా కేబుల్ తొలగిస్తే తాము తీవ్రంగా నష్టపోవడమే కాకుండా వినియోగదారులకు ప్రసారాల సరఫరా లేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని వ్యక్తం చేశారు. ఇబ్బందికర పరిస్థితుల ఉన్నచోట్ల తమకు పది రోజులు సమయం ఇస్తే తామే కేబుల్ లను తొలగించుకుంటామని అన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు, సిబ్బంది తొలగింపు ప్రక్రియ నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

## మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు.

**ఎస్సై సోమేశ్వరి.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల ప్రజలందరికీ కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.తొలి పూజలందుకునే వినాయకుడు విఘ్న నివారకుడే కాదు.. సకల కళలకు, విజ్ఞానానికి మూల స్వరూపుడు. అలాంటి వినాయకుడిని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో పూజించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టి గణేశున్నే పూజించాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**



**హవేలీఘన్పూర్ (ప్రజా జ్యోతి)** పర్యావరణహితమైన మట్టి గణేశుని పూజించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు ఎకో ఫ్రెండ్లీ గణనాథులను తయారు చేశారు. ఎలాంటి ప్లాస్టిక్ పదార్థాలను వాడకుండా కేవలం బంకమట్టితో తయారుచేసి, రంగులకు ప్రత్యమ్నాయంగా కుంకుమ, పసుపును వాడి పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా గొప్ప ఆలోచన చేశారు. రాబోయే తరాలకు మట్టితో గణనాథులను తయారు చేసి వాటిలో విత్తనాలను పెట్టి చెట్లను పెంపొందించే మార్గాన్ని సూచించారు. ఎకో ఫ్రెండ్లీ గణేశుని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్'కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆఫ్ పారిస్'తో చేసిన వినాయక ప్రతిమలకు బదులుగా మట్టితో తయారుచేసిన గణేశుడితో పర్యావరణహితంగా పూజలు నిర్వహించుకోవచ్చునని కలెక్టర్ అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సృజన, ఏటీసీ సంతోష్, డిప్యూటీ వార్డెన్ బుర్ర సంతోష్, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించాలి

**-పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

**-జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట 26 ఆగస్టు:(ప్రజాజ్యోతి)** మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి కోరారు. మంగళవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం విగ్రహాల వితరణ కార్యక్రమములో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా రక్షించాలన్నారు. మట్టి గణపతులను ప్రతిష్టిస్తే తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కావని పర్యావరణాన్ని కాపాడాలని పకృతి సిద్ధమైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలన్నారు. జిల్లాలో మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులను అభినందించారు. పర్యావరణాన్ని కాపాడడంలో అందరి భాగస్వామ్యం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కోసం అరిగోస పడుతున్న రైతులు







యూరియా కోసం రైతన్నల ఆగ్రహం
రోడ్డుపై బైఠాయించి ఆరు గంటల పాటు ధర్నారాస్తారోకో
టోకెన్లు ఇచ్చారు రైతులకు యూరియా మార్చారు
యూరియా ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం
పోలీసుల రంగ ప్రవేశంతో శాంతించిన రైతులు
రెండు రోజుల్లో యూరియా అందిస్తామని హామీ

**రాయపోల్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి.** యూరియా పంపిణీ చేయడంలో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించిన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు దౌల్తాబాద్ మండల కేంద్రానికి చేరుకొని చౌరస్తా వద్ద రైతులు ధర్నాతో పాటు. రాస్తారోక నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వ్యవసాయ శాఖ అధికారులతో టోకెన్లు రాయించుకొని ఇష్టం వచ్చినవారికి యూరియా అందిస్తూ మిగతా రైతులను పట్టించుకోవడంలేదని. తమకు టోకెన్లు ఇచ్చారని.. యూరియా ఇవ్వడంలో అలసత్వం వహిస్తున్నారని రైతులు ఆందోళన చేశారు. సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యూరియా ఇస్తామని టోకెన్లు ఇచ్చారని. రెండు రోజులు గడుస్తున్న ఇంతవరకు యూరియా ఇవ్వడంలో అటు వ్యవసాయ శాఖ అధికారులు. ఇటు ఫర్టిలైజర్ వ్యాపారాలు వైఫల్యం చెందారని పలు గ్రామాల రైతులు వాపోయారు. యూరియా కోసం గంటల పాటు రైతులు ధర్నా రాస్తారోకో చేయడంతో మండల కేంద్రంలో ఉద్రిక్తంగా మారడంతో పరిస్థితులు గమనించిన పోలీసులు అక్కడికి చేరుకుని రైతులను సముదాయించారు. అయినప్పటికీ రైతులు యూరియా ఇచ్చేవరకు కదిలే ప్రసక్తి లేదని రైతులు తేల్చి చెప్పడంతో తోగుట సీఐ షేక్ లతీఫ్ దౌల్తాబాద్. రాయపోల్. బేగంపేట. తొగుట ఎస్సైలు అరుణ్ కుమార్. మానస. మహిపాల్ రెడ్డి తదితరులు ధర్నా చేస్తున్న రైతులను సముదాయించారు. అయినప్పటికీ రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు టోకెన్లు ఇచ్చిన రైతులందరికీ యూరియాను అందజేయాలి కానీ రైతులకు నిరాశగా మిగిలింది రైతులకు యూరియా వెంటనే అందించాలని రైతులు అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ ఏసిపి నర్సింలు దౌల్తాబాద్ మండల కేంద్రానికి వ్యవసాయ అధికారులతో మాట్లాడి టోకెన్లు ఇచ్చిన రైతులకు రెండు రోజుల్లో యూరియాను అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. కాగా అధిక ధరలకు యూరియాను విక్రయించిన జ్యోతి ఫర్టిలైజర్ షాప్ తో రోహిణి ఫర్టిలైజర్ షాపును దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడిఏ మల్లయ్య ఆధ్వర్యంలో సీజ్ చేశారు. రెండు రోజుల్లో యూరియా అందించకుంటే మళ్ళీ రోడ్డుపై ధర్నా చేస్తామని పలు గ్రామాల రైతులు పేర్కొన్నారు.

# ప్రజల ఆరోగ్యం - పరిశుభ్రత అందరి బాధ్యత



-మునిసిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



**సిద్దిపేట, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):-** ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మునిసిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు పురపాలక సంఘ కార్యాలయంలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్యం మన చేతుల్లో ఉందని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిలిచి ఉండకుండా చూడాలని , నిలిచిన నీటిలో దోమ లార్వా వృద్ధి చెంది దోమల వ్యాప్తికి దోహదపడుతుందన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. దోమల వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా పాటించాల్సిన తగు జాగ్రత్తలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. ఇంటి ఆవరణలో బ్లీచింగ్,రసాయన పిచికారి చేయడం జరుగుతుందన్నారు. వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పరస్పర సహకారంతో ముందుకు వెళుతూ పట్టణ ప్రజలకు సేవలను అందించాలన్నారు. ఇంటింటి చెత్త వాహనం వెంట వెళ్లే సమయంలో ఏ ఎన్ ఎం,ఆశ వర్కర్ లు సైతం సహకరిస్తూ ఎక్కడైనా చెత్తకుప్పలు ఉన్నట్లయితే చెత్త ఎవరు వేస్తున్నారు గుర్తించి వారి వివరాలను అందజేయాలని మరియు బ్లాక్ స్పాట్ లేకుండా ఉండడానికి కృషి చేయాలని సూచించారు. పట్టణ ప్రజలు సైతం పర్యావరణం కలుషితం కాకుండా మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. విత్తనాలతో కూడిన మట్టి గణపతి ప్రతిమలను ఇంట్లో ఒక తొట్టి ఏర్పాటు చేసుకుని నిమజ్జనం చేయడం ద్వారా తొట్టిలో మొక్క మొలుస్తుందన్నారు. ఈ సమావేశంలో డా. శ్రీకాంత్ ,మున్సిపల్ సిబ్బంది భారతి,శివకుమార్, సత్యనారాయణ, ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రెండు టీవీలు అందజేత

టీవీలను ప్రారంభించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



**చిన్నకోడూరు ప్రజా జ్యోతి , ఆగస్టు 26:** మండల పరిధిలోనిరామంచ ప్రాథమిక పాఠశాలకు రెండు టీవీలు ఒకే దాత బహుకరించడం అభినందనీయమని చిన్నకోడూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య అన్నారు. మంగళవారం రామంచ ప్రాథమిక పాఠశాలలో దాత ఎర్ర నవీన్ కుమార్ ఆయన తండ్రి రాజయ్య, కుమారుడు లక్ష్ పేరు మీద అందజేసిన రెండు టీవీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 వేల విలువగల టీవీ లను పాఠశాలకు సమకూర్చిన నవీన్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దాత నవీన్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్, ఉపాధ్యాయులు ఎల్లం, సురేష్ కుమార్, వరప్రసాద్, యాదయ్య, లలిత, నాగమణి, వాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు .

## విఘ్నాలు తొలగి సంతోషంగా ఉండాలి

ప్రజలకు మంత్రి పొన్నం శుభాకాంక్షలు



**సిద్దిపేట, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):-** వినాయక చవితి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగిపోయి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, జిల్లా ప్రజలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. వినాయక ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు మండపాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ విషయంలో ప్రమాదాలు జరగకుండా భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లాలో వినాయక ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న సంక్షేమం , అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.

# రామంచ ప్రాథమిక పాఠశాలకు టీవీల అందజేత


చిన్నకోడూరు, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):-సిద్దిపేట జిల్లా రామంచ ప్రాథమిక పాఠశాలకు ఎర్ర నవీన్ కుమార్ తన తండ్రి రాజయ్య, కుమారుడు లక్ష్ జ్ఞాపకార్థం రెండు కలర్ టీవీలు అందించారు. వీటిని చిన్నకోడూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు కలర్ టీవీ లను ఒకే దాత పాఠశాలకు అందించడం అభినందనీయమని అన్నారు.చిన్నకోడూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య అన్నారు. రూ.35 వేల విలువగల టీవీ లను పాఠశాలకు సమకూర్చిన ఎర్ర నవీన్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.దాతలు అందించిన టీవీలతో ఆధునిక పరిజ్ఞానంతో కూడిన విద్యను విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించాలని సూచించారు. ఈ సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్లా షరీఫ్,



ఉపాధ్యాయులు ధరిపల్లి ఎల్లం, యాంసాని వెంకట సురేశ్ కుమార్, వరప్రసాద్, యాదయ్య, లలిత, నాగమణి, ఈ వాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు .

# ప్రజలకువినాయక చవితి శుభాకాంక్షలు

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ఆగస్టు26 (ప్రజాజ్యోతి):- జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వినాయక చవితి పర్వదినం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది.. పూజించేది విఘ్నేశ్వరున్నే అని చెప్పారు. విఘ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని దయతో ఎలాంటి విఘ్నాలు రాకుండా నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుణ్ణి ప్రార్థించారు. ప్రతి ఒక్క ఇంటిలో మట్టి గణపతి ప్రతిమ ను పూజించాలన్నారు. మట్టి గణపతి పూజించడం ఎంతో శ్రేష్ఠమని " మట్టి గణపతే మహా గణపతి " అని చెప్పారు. వినాయకచవితికి మట్టిగణపతులనే పూజించండి. మనం ప్రకృతిని ప్రేమిస్తే, గణపతి మనల్ని ప్రేమిస్తాడు. మనం ప్రకృతిని రక్షిస్తే, గణపతి మనల్ని రక్షిస్తాడు. పర్యావరణాన్ని పరిరక్షణ తో దేవుణ్ణి పూజించాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద యువత, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ లైన్ ల విషయం లో, చెరువు ల్లో నిమజ్జనం చేసే సమయం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..

# దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీవాణి విద్యార్థుల ప్రతిభ కాంతులు

సిద్దిపేట, ఆగస్టు26 (ప్రజాజ్యోతి):- సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో, దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్ సొసైటీ భాద్యులు దార్ల నాగేశ్వర్ రావు సమన్వయంతో 25వ జాతీయ స్థాయి చిత్రకళా పోటీలు24 ఆగస్టు 2025న హనుమకొండ తనిష్క్ జ్యువెలరీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భాగంగా "డ్రీమ్ ఇండియా" థీమ్‌తో నిర్వహించిన ఈ పోటీల్లో 79o79 మంది చిత్రకారులు పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ పోటీల్లో సిద్దిపేట భారత్‌నగర్‌కు చెందిన శ్రీవాణి స్కూల్ విద్యార్థులు వై. అద్వైత్ (4వ తరగతి), వై. అమర్నాథ్ (5వ తరగతి) ఆన్‌లైన్ ద్వారా



పంపిన చిత్రలేఖనాలతో అందరినీ ఆకట్టుకుని, దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గౌరవప్రదమైన స్థానం దక్కించుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ సి. హెచ్. సత్యం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "చిన్న వయసులోనే విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణంగా ఉందన్నారు. కళల పట్ల చూపిస్తున్న ఆసక్తి భవిష్యత్తులో వారిని ఉన్నత స్థానాలకు చేర్చుతుందని, ఇలాంటి పోటీలు పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, దేశభక్తి భావనను కూడా అలవర్చుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని, విద్యార్థుల విజయాన్ని అభినందించారు.

## నవధాన్యాలతో మట్టి గణేశులు వినూత్న ప్రయత్నం



సిద్దిపేట, ఆగస్టు 26:(ప్రజాజ్యోతి):-గణేశ్ నిమజ్జనం వల్ల నీటి కలుష్యం రాకుండా చూడాలనే ఉద్దేశ్యంతో సిద్దిపేటలోని క్రాంతి హై స్కూల్ విద్యార్థులు వినూత్న ప్రయత్నం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులు శుద్ధమైన మట్టి గణేశులను తయారు చేసి, అందులో నవధాన్యాలను కలపడం ద్వారా చేపలకు సహజ ఆహారం అందేలా చేశారు. నవధాన్యాలతో తయారు చేసిన మట్టి విగ్రహాలను మంగళవారం నాడు స్థానిక మునిసిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్ పరిశీలించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ పండుగను ఆచరించడమే కాదు, పర్యావరణాన్ని రక్షించడం కూడా మన కర్తవ్యమేనన్నారు.. విద్యార్థుల ఆలోచన వల్ల చెరువులు శుభ్రంగా ఉండటంతో పాటు జలచరాలకు ఆహారం లభిస్తుంది" అని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ మాట్లాడుతూ "గణేశుడి పూజ ప్రకృతిపట్ల కృతజ్ఞత అని, మట్టి వినాయక విగ్రహాలు పర్యావరణానికి మేలు చేస్తాయన్నారు.ఇలాంటి మంచి ప్రయత్నాలు మరింత విస్తరించాలి అని ఆయన అభినందించారు..

## యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలం

-సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్



బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 26 : వానాకాలం సీజన్ ప్రారంభం నుండి రైతులకు యూరియాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ అన్నారు. మంగళవారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, యూరియా పైన ఇచ్చే సబ్సిడీని తగ్గించుకోవాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, బడా కార్పొరేట్ వ్యాపారులకు సబ్సిడీ ఇవ్వచ్చు, కానీ దేశానికి అన్నం పెట్టే రైతుకు యూరియా అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రాంతానికి రావలసిన నాలుగు లక్షల 48 వేల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వడంలో మొండిచేయి చూపిందని, వ్యవసాయ పనులు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ, రైతులు పంట చేనును ఎలా కాపాడుకోవాలో తెలియక సతమవుతున్నారని అన్నారు. రైతులకు యూరియా అందించడం కోసం ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తెలిపారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా రైతులు ఎరువుల కేంద్రాల వద్ద బారులు తీరి ఉంటే, అధికారులకు, ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు లేకపోవడం శోచనీయమన్నారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు.

# షాడో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఎంపీ రఘునందన్ రావు

- రేవంత్ రెడ్డిని తిట్టడు, తిట్టనియ్యడు..
- బీజేపీ, కాంగ్రెస్ లు
- యూరియా సరఫరా లో విఫలం

**సిద్దిపేట, ఆగస్టు 26(ప్రజాజ్యోతి):**-బీజేపీ ఎంపి గా రైతుల ఇబ్బందులు తీర్చాల్సిన రఘునందన్ రావు కాంగ్రెస్ పార్టీ షాడో అధికార ప్రతినిధి లెక్క సీఎం రేవంత్ రెడ్డిని తిట్టకుండా చూస్తున్నాడని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, సారయ్య, సోమిరెడ్డి, కొండం రవీందర్ రెడ్డి లు విమర్శించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఎరువుల అంశంపై మంత్రుల వ్యాఖ్యలు చూస్తే ప్రభుత్వం చేతులు ఎత్తిసేనట్టుగా ఉందని గతంలో కేసీఆర్ హయాంలో ముందస్తు ప్రణాళికలు ఉండేవని, రైతులకు యూరియా సమస్య రాకుండా10 ఏండ్లు చూశారన్నారు. ఎండాకాలం లోనే సమీక్షలు జరిగేవని, బఫర్ స్టాక్ అందుబాటులో ఉండేదని కేసీఆర్, మంత్రులు స్వయంగా పర్యవేక్షణ చేసేవారన్నారు. ఢిల్లీలో రివ్యూ చేసి యూరియా తెచ్చేవారని రైతుల పట్ల కేసీఆర్ కు ప్రేమ ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని రైతులకు యూరియా ఇచ్చే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదన్నారు. రేవంత్ రెడ్డిని ఒక్క మాట విషయం మర్చిపోయిందని ఏద్దేవా చేశారు.. బీజేపీ ఎంపీ యూరియా తేవడం లో ఫెయిల్ అయ్యాడని, రైతుల కోసం బీఆర్ ఎస్ పోరాటం చేస్తుంటే బీజేపీ నిమ్మకునిరెత్తనట్టుగా ఉందని మండి పడ్డాడు..యూరియా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామనే



హామీ ఇప్పటికి లేదని బీజేపీ పార్టీ ని కూడా నిలదిస్తామన్నారు..నియోజకవర్గ పరిధిలోని యూరియా సమస్య చాలా ఉందని, రైతులు రోడ్డు ఎక్కి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. జిల్లా యంత్రాంగం వైఫల్యం చెందింది. మంత్రులు, అధికారులు విఫలం చెందారు.జిల్లా మంత్రి ఎక్కడ ఉన్నాడు. స్పందన లేదు జిల్లాకు రావాల్సిన కోటా ఎక్కడ అని ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీష్ రావు ఇప్పటికే పలుసార్లు హెచ్చరించారు.. అయిన ప్రభుత్వం లో స్పందన లేదు.. యూరియా పరిస్థితి ఆందోళనకరంగా మారింది భవిష్యత్తు లో తగిన గుణపాఠం తప్పదు హెచ్చరించారు.. ఈ సమావేశం లో ప్యాక్స్ చైర్మన్ కోల రమేష్, కౌన్సిలర్ అరవింద్ రెడ్డి, మాజి సర్పంచ్ ఆంజనేయులు, పర్శరాములు, సీనియర్ నాయకులు పొన్నమల్ల రాములు, విద్యార్థి యువ నాయకులు యాదగిరి, ఆకుబత్తిని రాము, రవి, రమేష్, సాయి, ఇమ్రాన్, చంటి, నరేందర్ తదితరులు ఉన్నారు..

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం డాక్టర్ కళావతి బాయి

**ఖమ్మం :** గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట విరద్దమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్లలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను తనిఖీలు చేస్తునమని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా స్కానింగ్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని అన్నారుజిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే భావన వారిలో కల్పించాలని విస్తృత ప్రచారం చేయాలని,గర్భిణీ లపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిపిహెచ్ఎన్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్నివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్టీ. సమ్రీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్వానంగా మారిన 4 కోట్ల ఫంక్షన్ హాల్ ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఫంక్షన్ హాల్ పరిస్థితి అధ్వానంగా మారిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కేపి.హెచ్.బి కాలనీ లోని 4వ ఫేజ్ లో ఏర్పాటుచేసిన జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను అధికారులు పట్టించుకోకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని విమర్శించారు. నేడు స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసరావు తో కలిసి ఫంక్షన్ హాల్ ను సందర్శించి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో పాటు అధికారులకు నెల రోజుల పాటు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వీటికి పునరుద్దరణ పైన గడువును విధించారు లేదంటే జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అధికారులను హెచ్చరించారు. హౌసింగ్ బోర్డ్ లో ఉన్న భూములను అమ్ముకోవడం తప్ప అభివృద్ధి చేసేది ఏమీ లేదని ఉన్న వాటిని కూడా గాలికి వదిలేస్తున్నారని ఆక్షేపించారు.

## పటాన్ చెరులో ఉచిత గణపతి విగ్రహాల పంపిణీ

**సంగారెడ్డి :** పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు వినాయక ప్రతిమలను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని తెలి పారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో పట్టుబడ్డ ఉపాధి హామీ చట్టం ఈసి



- లంచం తీసుకుంటుండగా పట్టివేత

**చేర్యాల /మద్దూరు, ఆగస్టు26 (ప్రజాజ్యోతి) :**మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంలో ఈసీగా పనిచేస్తున్న బండకింది పరుశరాములు 11,500 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారి మెదక్ డీఎస్పీ సుదర్శన్ మంగళవారం పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఈసీ పరుశరాములపై ఫిర్యాదు వచ్చిందని, ఫిర్యాదుదారుడి నుంచి ఈసీ 11,500 లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు సమాచారం తెలిపారని, దీంతో పరుశరాములును ఎంపీడీఓ కార్యాలయంలో డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని తెలిపారు.అలాగే అతని ఇంటివద్ద సోదాలు నిర్వహిస్తూ ఈసీ ని కస్టడీ లోకి తీసుకున్నట్లు తెలిపారు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి కాల్ చేయాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 26 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను మంగళవారం నాడు, కాంగ్రెస్ నాయకులు మండలంలోని వీరాపూర్ గ్రామంలో పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డితో కలిసి పరిశీలించి, లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సకాలంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, ఇల్లు నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు తన స్వంత ఖర్చులతో నూతన వస్త్రాలు, పది వేల రూపాయలు కానుక అందజేస్తానని ఒగ్గ దామోదర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యూరియా సమయానికి రాష్ట్రానికి అందించకపోవడం వల్లనే, యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, చిలుముల దేవదాస్, కర్రావుల సందీప్, బైర సంతోష్, చెన్నారెడ్డి, సుధీర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపెల్లి తిరుపతి, సంపత్ రెడ్డి, ముంజ శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.